# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 193 పేజీలు - 08 శుక్రవారం 06 జూన్ 2025


## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** తెలంగాణ దేవాదాయశ్శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో మంత్రి కళ్లు తిరిగి పడిపోయారు. ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో ఆమె పడిపోయారు. ఏమి తినకపోవడంతోనే మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయి. వెంటనే మంత్రి సురేఖ వ్యక్తిగత సిబ్బంది అప్రమత్తమయ్యారు. మంత్రి సురేఖకు వ్యక్తిగత సిబ్బంది ఆహారం తెచ్చిఇచ్చారు. ఆహారం తీసుకోవడంతో మళ్లీ తేరుకున్నారు కొండా సురేఖ. కేబినేట్ మావేశానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో పాల్గొనడానికి మంత్రులు వచ్చారు. ఈ క్రమంలోనే కొండా సురేఖ అస్వస్థతకు గురయ్యారు. సచివాలయంలో అస్వస్థతకు గురైన మంత్రి కొండా సురేఖను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు పరామర్శించారు. ఆమె ఆరోగ్యపరిస్థితిపై సీఎం, మంత్రులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సచివాలయంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం




- నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ఉద్యోగుల డిఎ తదితర డిమాండ్లపై సానుకూలత
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం వివరాలు 2లో

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

- స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి
- ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు
- బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




**తొలి అక్షరం/బెంగళూరు, జూన్ 05:** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని వివరాలు 2లో



## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

### - తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 05:** పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు వివరాలు 2లో

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

- ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి
- ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూన్ 05:** పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయం సమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, వివరాలు 2లో

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**తొలి అక్షరం/రాయ్‌పూర్, జూన్ 05:** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు వివరాలు 2లో

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

- నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- 9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయకులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచారించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్‌కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పన నుంచి ప్రారంభోత్సవం వివరాలు 2లో




## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

- స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా..?
- ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్5:** ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్దులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. వివరాలు 2లో

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

- వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
- మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- మేధోమధన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివరాలు 2లో

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ–సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడ తామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధ వారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లా డుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించే దుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ– ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ– కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ–(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటలను శుక్రవారం కమిషన్ ముందు హాజరు కానున్నారు. 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు– లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి –టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ–ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు–మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ–కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ–సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు– బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ–సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ–సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు–గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:**మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ–జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ–బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ–జీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు–, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో–మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు



**తొలి అక్షరం/జోగులాంబ గద్వాల, జూన్5:** గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు– యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు– తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

(మొదటి పేజీ తరువాయి)

ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించ కూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువు తో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబం ధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్5:** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు– సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు– పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లా డుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# ఉచితంగా గ్రామ ప్రజలకు కంటి వైద్య పరీక్షలు

● శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వహకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో..

● నియోవిజన్ కంటి ఆసుపత్రి హబ్సీగూడ వైద్య బృందం సహకారంతో..



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కోరటికల్ గ్రామం బుధవారం రోజున శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల నాయకులు శ్రీరాముల అత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడలోని నియో విజన్ కంటి ఆసుపత్రి వారి వైద్య బృందం సహకారంతో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు . ఈ సందర్భంగా శ్రీ భవాని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకులు శ్రీరాముల అత్రి మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రదానం అని పెద్దలు చెప్పిన మాట ప్రకారం ప్రతి ఒక్కరూ తమ నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవాలని కంటి చూపు తేడా అనిపిస్తే వెంటనే నేత్ర వైద్యులను సంప్రదించాలని కోరారు . కన్న తల్లి లాంటి స్వంత ఊరి ప్రజలకు నా వంతు సేవలు అందించే ఉద్దేశ్యంతో నియో విజన్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశానని తెలిపారు . గ్రామ ప్రజలు , మహిళలు , వృద్ధులు ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ కంటి వైద్యుల పర్యవేక్షణలో పరీక్షలు చేయించుకున్నారని అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణు , సూర్య , నియో విజన్ కంటి ఆసుపత్రి సిబ్బంది , గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# సాయిగూడెం నూతన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

● బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా కోటగిరి ప్రత్యూష బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాయిగూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆమెను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్, ఉపాధ్యక్షుడు ఇంజరాజు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండ చంద్రారెడ్డి, అంజద్, ముద్దేపాక శీను, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోపు మహేందర్ రెడ్డి, ముద్దెపాక లక్ష్మయ్య, భీమగాని నరసింహులు, చింతకాయల అంజయ్య, బండి శ్రీనివాస్, బొప్పాపురం వెంకటేష్, సంగీ స్వామి, బొడ్డు మహేందర్, అల్వాల బాలకృష్ణ, ముద్దేపాక దయాకర్, ముద్దేపాక సురేష్, కిష్టయ్య, కట్టెగుమ్మల సిద్ధారెడ్డి, అలవాల చంటి, పిల్లిట్ల సురేష్, ఉప్పలయ్య, రాంనర్సయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ 2లెవెల్ చదరంగం పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులను అభినందించిన ఏసీపీ లక్ష్మీనారాయణ

● ఏసీపీ లక్ష్మీనారాయణను శాలువాతో సన్మానించిన నిర్వాహకుడు వానరాసి జగన్ ● జన్మదినం సందర్భంగా వానరాసి జగన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఏసీపీ లక్ష్మీనారాయణ





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 05:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మల్లికార్జున కాలనీలోని పతాంజలి యోగ మందిర హాల్ లో జరిగిన షాద్ నగర్ 2లెవెల్ చెస్ టోర్నమెంట్ 2025 లో షాద్ నగర్ చెస్ అకాడమీ నిర్వాకులు వానరసి జగన్ నిర్వహించిన టోర్నమెంట్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన చదరంగం క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్ 07, 09, 11, 13, 15,17 విభాగలో సుమీత్ కుమార్, ఈశాని, ఆర్యమాన్, కార్తికేయ, శ్రీహర్షిత్, సాత్విక్, శ్రీ వర్ధన్ గౌడ్, భాను తేజ, సిరి వల్లి, చదరంగం క్రీడాకారులు అందరూ అద్భుత మైన ప్రదర్శన కనబర్చి, గెలుపొందిన క్రీడాకారులను షాద్ నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్ లు, గోల్డ్ మెడల్స్, ట్రోఫీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ మెదడుకు పదును పెట్టాలంటే చెస్ ఆడాలని, చెస్ ఆడడం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందని పిల్లలు చురుకుగా తయారు అవుతారని, విద్యలో ముందంజలో ఉంటారని, పరీక్షల లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధిస్తారని తెలిపారు. అనంతరం చెస్ కోచ్ వానరాసి జగన్ జన్మదిన సంద ర్భంగా ఆయననుశాలువాతో సత్కరించి ఏసిపి లక్ష్మీనారాయణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజానికానికి విజ్ఞప్తి అంటున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు

● యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయండి: కంచర్ల రామకృష్ణారెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెసు పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఆ తర్వాత ప్రజ సంక్షేమ పథకాలను గాలికి వదిలేసి ఆసరా పెన్షన్ పెంచకుండా, రైతుబంధు, రైతు బీమా,మహిళలకు 2500 పెన్షన్, స్కూటీ,తులం బంగారం,మదర్ డెయిరీ,విజయ డెయిరీకి పాలు పోసిన రైతులకు బిల్లులు ఇవ్వకుండా, ఒకటిన్నర సంవత్సర కాలం నుండి సర్పంచుల పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన రేవంత్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో నిలదీయండి అంటున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి. బిఆర్ఎస్ పార్టీ యంత్రాంగం ప్రభుత్వ బాధితులను సమాకరించుకొని నల్ల బ్యాడ్జీలతో ప్లకార్డులతో అడుగడుగున నిరసన,నిలదీత కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి.

# యాదగిరిగుట్టలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చెయ్యండి

● వివిధ పార్టీల నుండి సిపిఎం పార్టీలో చేరిక

● సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో జూన్ నెల 9,10,11 తేదీలలో జరిగే సిపిఎం పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చెయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల బిక్షం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీలో చేర్చడం జరిగింది. గురువారం రోజున ఆత్మకూరు(ఎం)మండలం పరిధిలోని కొరటికల్ గ్రామంలోని వివిధ పార్టీల నుండి సిపిఎం పార్టీలో చేరిన వాళ్లు బుష సాయిబాబు కొరటికల్, జోగు ఆదినారాయణ కొరటికల్, బుర్ర మధు కొరటికల్, మొరిగాను చంద్రయ్య తుక్కాపురం సిపిఎం పార్టీలో చేరడం జరిగింది.మండల కార్యదర్శి వేముల బిక్షం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆధునిక కాలంలోను సమాజాన్ని తిరోగమానం వైపు తీసుకెళ్తాతుందని, ప్రపంచంలో ఎన్నో దేశాలు మన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని తమ రాజ్యాంగాలను రూపొందించుకున్నాయని, కాని మన దేశంలోని మతోన్మాద శక్తులు మన రాజ్యాంగంపై దాడులు చేస్తూ, దేశాన్ని అన్ని విధాల అదోగతి పాలు చేస్తున్నాయని విమర్శించ్చారు. పార్టీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాలపై నిర్మితమైన చరిత్రను గుర్తుచేస్తూ, సమాజంలో దోపిడీ శక్తులకు వ్యతిరేకంగా నిరంతరం ప్రజల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించే విధంగా అనేక అడ్డంకులను అదిగమిస్తూ, పార్టీని భలోపేతం దిశగా కార్యకర్తలను నిర్మాణపరంగా తయారు చేసే లక్ష్యంతో నిర్వహిస్తున్న జిల్లా క్లాసులను జయప్రదం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొత్త లలిత, ఎస్ఎఫ్ఐ నాయకులు మారుతి, హరిబాబు బుగ్గ రాములు, మోసపోయిన ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోటాకోండుర్ పట్టణ కాంగ్రెసు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

● కాంగ్రెసు పార్టీ పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో కాంగ్రెసు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ శాఖ అధ్యక్షులు బుగ్గ కొమరయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జూన్ 6వ తేదీ శుక్రవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుట్టినరోజు వేడుకలతోపాటు ఆలేరు నియోజకవర్గంలోని తుర్కపల్లి మండలం తిరుమలాపూర్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయడానికి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మన మండలం నుంచి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొంతం మోహన్ రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రఘునాథరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండు రంగయ్య గౌడ్, ఓయూ జాక్ అధ్యక్షులు కంకల ఎలేందర్ , సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి , కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, మాజీ ఉప సర్పంచ్ రేగు శ్రీనివాస్, సికిందర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రదీప్,ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్, భువనగిరి నర్సింగరావు, మండల మాజీ ఉపాధ్యక్షులు భూమాండ్ల అశోక్, వ%శీ%గాల మల్లేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మోటాకొండూరు మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, భూమండ్ల ఇస్తారీ, లోడే మల్లేష్, సంగు శేఖర్ రెడ్డి,పంతంగి ఉదయ్ గౌడ్, బాల్ద శ్రీశైలం,ఎత్తరి బాలరాజు, బొలగాని జహంగీర్ గౌడ్, వడ్డెబోయిన జహంగీర్,రేగు అశోక్, కొల్లూరి ఆంజనేయులు, పన్నాల ప్రతాప్ రెడ్డి, షేక్ సుభాన్, వంగాల స్వామి గౌడ్,బాల్ద మధు, కొల్లూరు రంజిత్, జంగా వెల్లి రాజశేఖర్, గవ్వల సిద్ధులు, వంగాల సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సమావేశానికి వచ్చే వాహన దారులకు పార్కింగ్ చేసే ప్రదేశాలు

- పార్కింగ్ సమస్య లేకుండా యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు పలు సూచనలు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మరియు పరిసర నియోజవర్గాల ప్రాంత ప్రజలకు యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసులు తెలియజేయు విషయం జూన్ 6వ తేదీన తుర్కపల్లి మండలం తిరుమలపూర్ లో జరిగే తెలంగాణ సీఎం ఎ రేవంత్ రెడ్డి సమావేశానికి వచ్చే వాహేన దారులకు ట్రాఫిక్ పోలీస్ యాదగిరిగుట్ట వారి విజ్ఞప్తిని అనుసరించి మీ యొక్క వాహనాలను ఈ కింద పెర్కొన్న, మీకు కేటయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే పార్కు చేయగలరు. P1 పార్కింగ్ : ఆర్టీసీ బస్సులలో వచ్చేవారికి వయా తుర్కపల్లి , P2 పార్కింగ్: ప్రైవేట్ బస్సులలో వచ్చే వారికి వయా తుర్కపల్లి, P3 పార్కింగ్: కార్లు , బైకులలో వచ్చే వారికి వయా తుర్కపల్లి,P4 పార్కింగ్ : గంధ మల్ల, జగదేవ్ పూర్ నుండి వచ్చే అన్నీ వాహనాలకి. యాదగిరి గుట్ట ట్రాఫిక్ పోలీసులు సూచనలను అనుసరించి వాహనదారు లందరూ మీకు కేటయించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే మీ యొక్క వాహనాలని పార్క్ చేసి ట్రాఫిక్ పోలీస్‌లకు సహకరిం చగలరని యాదగిరిగుట్ట ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బొడ్డుపల్లి వెంకన్నకి తెలంగాణ ఐకాన్ అవార్డు

- అందుకున్న సందర్భంగా సన్మానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని నివాసి, వార్త దినపత్రిక కూకట్పల్లి జోనల్ ఇంచార్జి మరియు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి రాష్ట్ర మీడియా సేల్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి వెంకటేశ్వర్లుకి తెలంగాణ ఐకాన్ అవార్డు అందుకున్న సందర్భంగా సన్మానించారు. ఈ అవార్డు అందుకుని సన్మానం పొందిన వెంకన్నకి శుభాకాంక్షలు తెలిపిన మోత్కూర్ మండల బిజెపి మాజీ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ గుప్తా, మండల బిజెపి అధ్యక్షుడు గుదే మదుసుదన్ యాదవ్, బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, తదితరులు తెలిపిన వారిలో ఉన్నారు.

# కాంగ్రెసు పార్టీ యువ నాయకులు అడ్వకేట్ వెలిగె సురేందర్ జన్మదినం

- చిరు సన్మానం చేసిన టిపిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అడ్వకేట్ వెలిగి సురేందర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ప్రమోద్ కుమార్ చేతుల మీదుగా చిరు సన్మానం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ పార్టీ నాయకులు రంగా రవీ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండీ ఖరీఫ్, తాడూరి ప్రశాంత్,సిహెచ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెళ్లి దంపతులను ఆశీర్వాదం

**తొలి అక్షరం/మహ ముత్తారం, జూన్ 5:** నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఈరోజు మహా ముత్తారం మండలంలో వివాహ వేడుకల్లో పాల్గొని గావిడి కమల కీ శే వెంకయ్య గారికి కూతురు చిఎం రవళి అరవిందులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన చామల బ్రదర్స్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం దిలావర్పూర్ గ్రామానికి చెందిన ముదుగుల శ్రీకాంత్ వసంత వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన చామల ఫౌండేషన్ అధినేత చామల భానుచందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చామల ఉదయ్ చందర్ రెడ్డి అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కార్యవర్గం

**- అధ్యక్షులుగా పంజాల సురేష్, ప్రధాన కార్యదర్శిగా బూషే బాల సిద్దులు ఏకగ్రీవ ఎన్నిక**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామ సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టి యు అనుబంధం) జనరల్ బాడీ సమావేశం గురువారం నాడు జరిగింది. నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పంజాల మురళి,అధ్యక్షులుగా పంజాల సురేష్, ఉపాధ్యక్షులుగా బొల్లెపల్లి నాగరాజు,ప్రధాన కార్యదర్శిగా బూషే బాల సిద్దులు, సహాయ కార్యదర్శిగా బర్ల పరశురాములు, కోశాధికారిగా బేతి నవీన్, కార్యవర్గ సభ్యులుగా కె.అశోక్,జె. విక్రమ్, పి. మల్లేశం,కె. శ్రీకాంత్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని యూనియన్ గౌరవాధ్యక్షులు పంజాల మురళి తెలిపారు.

## ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన భారత ప్రధాన మంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరుట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకుందాం. గురువారం రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ప్రోగ్రాంకి మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రావడం జరిగింది. మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు కార్యకర్తలతో పాల్గొని మన ప్రధాని మోది పిలుపు మేరకు గురువారం రోజు నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షించుకునీ పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చెప్పడం జరిగింది.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:** మిర్యాలగూడ బైపాస్ లో గల బండి కన్వెన్షన్ హాల్ నందు జరిగిన రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టిఆర్ఎస్ నాయకులు పోషబోయిన మల్లేశంకంభంపాటి శ్రీనివాస్ గౌడ్ బొక్క మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు






## ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం - పర్యావరణాన్ని కాపాడుదాం

- 'పర్యావరణ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ '
- డాక్టర్ ఇర్ఫాన్ ఆక్షన్ ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** ప్లాస్టిక్ కాలుష్యాన్ని అరికడదాం – పర్యావరణాన్ని కాపాడుదామని ఆక్షన్ఎయిడ్ ప్రోగ్రామ్ లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆక్షన్ఎయిడ్ ఆధ్వర్యంలో గురువారం రోజు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతీ సంవత్సరం ప్లాస్టిక్ వినియోగం అంతకు అంతగా పెరుగుతున్నదని దీని మూలంగా పర్యావరణానికి ఎంతో ముప్పు వాటిల్లుతుందని అన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త సాగర్ ధార మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈసంవత్సరం ప్లాస్టిక్ ని అంతం చేద్దాం అనే దీమ్ తో అన్ని దేశాలు గురువారం రోజు కార్యక్రమాలు జరుపుతున్నాయని అన్నారు.ప్లాస్టిక్ వినియోగం అధికామవ్వడం మూలంగా మొత్తం జీవ వైవిద్యానికే ప్రమాదం వచ్చిపడిందని, ప్లాస్టిక్ కాలుష్యం మూలంగా భూతాపం పెరిగి సహజ వనరులు, జలవనరుల లభ్యత తగ్గుతున్నదని, భూసారం క్షీణిస్తుందని అన్నారు.మరోవైపు అటవీ విస్తీర్ణం కుచించుకుపోవడంతో వృక్ష మరియు జంతు సముదాయాల సంఖ్య అంతరించిపోతుందని అన్నారు.జిల్లా పశు గణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా ఏరువాక కేంద్రం, డాట్ సెంటర్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త డాక్టర్ అనిల్ కుమార్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల జీవకోటి మనుగడే ప్రమాదకరంగా మారిందని, పశువులు, మూగ జీవాలు సైతం ప్లాస్టిక్ మూలంగా అనారోగ్యం పాలౌతున్నాయని అన్నారు.వ్యవసాయంలో అధికంగా రసాయన ఎరువుల వాడకం కూడా అనేక రోగాలకు కారణమవుతున్నదని క్రమంగా రైతులందరు సేంద్రీయ వ్యవసాయం వైపు ఆలోచనలు చేయాలన్నారు.అనంతరం పోస్టర్ ఆవిష్కరణ మరియు సంతకాల ప్రచార ఉద్యమ క్యాంపెన్ జరిగింది. ఈకార్యక్రమానికి కమ్యూనిటీ ట్రైనర్ సురుపంగ శివలింగం సమన్వయం చేయగా ఎల్ ఆర్పీ ప్రతినిధులు కవిత, శోభారాణి, చంద్రకళ, మాధవి, కానుగంటి శ్రీశైలం, ప్రతిభ, భానుకుమార్, జగన్, నర్సింహ రాజు లు ప్రసంగించగా అరవై మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒకరికొకరు సహాయంగా.... మిత్రుత్వమే తోడుగా...

- ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ జి అభినవ్ ను ఘనంగా సన్మానించిన వానరాసి జగన్
- వానరాసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జి అభినవ్





**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 05:** ఒకరికొకరు సహాయంగా ఉంటూ, స్నేహం అనే పదానికి గొప్ప నిర్వచనం ఇచ్చిన ఇద్దరు మిత్రులు, ఒకరు షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ జగన్ కాగా, మరొకరు ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ జి.అభినవ్. నిన్న పతంజలి యోగా సెంటర్ లో షాద్ నగర్ లెవెల్ 2 చదరంగం క్రీడా పోటీలు నిర్వహించగా క్రీడా పోటీలకు సంబంధించి కోచ్ వానరసి జగన్ కోరిక మేరకు ఎలికట్ట కంటెస్టెడ్ ఎంపీటీసీ కాంగ్రెస్ నాయకుడు జి అభినవ్ పోటీలలో పాల్గొన్న బాల బాలికలు అందరికీ మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశాడు. తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ పోటీల నిర్వాహకుడు వానరసి జగన్ జి అభినవ్ ను మెమెంటో శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఈరోజు కోచ్ వానరసి జగన్ జన్మదిన సందర్భంగా ఆయనను కూడా జి అభినవ్ శాలువాతో సత్కరించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మిత్రులు ఇద్దరూ ఒకరికొకరు సన్మానాలు చేసుకొని వారి మధ్య స్నేహానికే వన్నె తెచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్ముడు అఖిల్ చారి కూడా పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలను ఎదుర్కొంటున్న క్యూభకు అండగా నిలబడండి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్
- సిపిఎం ఆధ్వర్యంలో క్యూభ సంఘీభావ నిధి సేకరణ



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:** అమెరికా సామ్రాజ్యవాద ఆంక్షలను ఎదుర్కొంటున్నా క్యూబా ప్రజలకు ప్రపంచం ప్రజానికం అండగా నిలబడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో ప్రపంచ అగ్ర రాజ్యం అమెరికా ఆర్థిక ఆంక్షలు విదిస్తున్న సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో క్యూభ సంగీభావ నిధి సేకరణ చేయటం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుధ సంపత్తితో చిన్న చిన్న దేశాలను బెదిరింపులకు గురిచేస్తూ దేశాధినేతలను హత్య చేస్తున్న అమెరికాకు నికరంగా ఎదురునిలుస్తున్న క్యూభ దేశంపై ఆంక్షలు విధిస్తూ దేశాన్ని పేదరికంలోకి నెట్టేసే ప్రయత్నం చేస్తుందని ప్రపంచానికే వైద్యులను అందించే కమ్యూనిస్ట్ దేశానికి అండగా నిలబడి ఆర్థిక సహకారం అందించాలని పిలిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు,వేముల సైదులు, అవనగంటి నగేష్,మేడి గణేష్, మునికుంట్ల లెనిన్,మెట్టు శ్రవణ్ కుమార్, కునూరు మల్లేశం, ఎర్ర రవీందర్, దోమలపల్లి నర్సింహా,శానగొండ వెంకటేశ్వర్లు,పండుగ రాజమల్లు, బావండ్లపల్లి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలి

- పిడిఎస్యూ రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని ఎయిమ్స్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యూ) రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్–వరంగల్ జాతీయ రహదారి పక్కన పేరుకే జాతీయ స్థాయి పెద్ద ఆసుపత్రి తప్ప, ప్రయాణ సౌకర్యాలు ఏమాత్రం లేవని అన్నారు. హైదరాబాదు నుండి వచ్చే ప్రయాణికులు ఉప్పల్, ఘట్కేసర్ వరకు బస్సుల్లో వచ్చి,అక్కడ నుండి ప్రైవేట్ వాహనలకు రావలసి వస్తుంది. వరంగల్,జనగాం ప్రాంతాల నుండి వచ్చే వారు భువనగిరి, బీబీనగర్ వరకు వచ్చి,అక్కడ నుండి ప్రైవేట్ వాహనాలలో వెళ్ళవలసి వస్తుంది.'మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు'గా అసలే రోగాలు,నొప్పులతో ఆసుపత్రికి బయలుదేరిన ప్రయాణికులకు సరైన బస్సు సౌకర్యం లేక, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించలేక నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు చొరవ చూపి బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్ వద్ద అన్ని రకాల బస్సులను ఆపేలా చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.

## గంధమల్ల ప్రాజెక్టులో భూములు కొలుపోతున్న రైతులకు ఎకరానికి 40 లక్షలు పరిహారం చెల్లించాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా బి.ఆర్.స్ పార్టీ ఆలేరు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్ గురువారం రోజు మాట్లాడుతూ గంధమల్ల ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరానికి 40 లక్షల పరిహారం చెల్లించి త్వరితగతంగా పూర్తి చేయాలి.బస్వాపూర్ ప్రాజెక్ట్ లో ఇల్లు కోల్పోయిన బాధితులకు తొందరగా పరిహారం చెల్లించాలి. వీరారెడ్డిపల్లి గ్రామ రైతులు మూడు విధాలుగా భూములు కోల్పోయారు. కాలేశ్వరం 15 ప్యాకేజీ కింద కాల్వలో భూములు పోయాయి మరియు త్రిబుల్ ఆర్ రోడ్డులో రైతుల భూములు కోల్పోయారు. అలాగే ఇప్పుడు గంధ మల్ల ప్రాజెక్టులో దాదాపు 254 ఎకరాల భూమిని కోల్పోతున్నారు కాబట్టి తిరుమలాపూర్ వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ లో వీరారెడ్డిపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని మరియు అక్కడే ఉన్న అంజన్న గుట్ట అభివృద్ధికి కోటి రూపాయలు సాంక్షన్ చేయాలని కోరుతున్నాము. అలాగే ఆలేరు నియోజకవర్గంలోని మున్సిపాలిటీలకు ఐదు కోట్లు మండల అభివృద్ధికి కోటి రూపాయలు గ్రామ అభివృద్ధికి ఎస్డీఎఫ్ నిధుల నుండి 50 లక్షలు సాంక్షన్ చేయాలి తుర్కపల్లి మండల కేంద్రంలోని ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. తుర్కపల్లి మండలంలో ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోత్ భాస్కర్ నాయక్, మండల నాయకులు వంకారి రమేష్, సిద్దె%శీ%కి మహేందర్, శ్యాగ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి ఆర్ఓఆర్ 2025 చట్టం





**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, చిన్న గూడూరు మండలం జయ్యారం, కురవి మండలం నేరేడ, సుదనపల్లి గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల ఆయన పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని,ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు,కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు,రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.

## వృక్షో రక్షతి రక్షితః

- ప్రపంచ పర్యావరణ దినోత్సవం... మార్పుగా మారండి - ఎక్కువ మొక్కలు నాటండి
- మన భవిష్యత్తు వర్ధిల్లేలా ప్రకృతిని పెంచుకుందాం
- కేశంపేట మండల మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**తొలి అక్షరం/కేశంపేట, జూన్ 05:** వృక్షో రక్షతి రక్షితః, ఇప్పుడు మనం వృక్షాలను పెంచి రక్షించుకుంటే భవిష్యత్తులో మన ముందు తరాలను వృక్షాలు రక్షిస్తాయని, మన భవిష్యత్తు వర్ధిల్లేలా ప్రకృతిని పెంచుకుందామని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవం, మార్పుగా మారండి – ఎక్కువ మొక్కలు నాటండి, తక్కువ వ్యర్థాలు చేయండి మరియు మనకు జీవితాన్ని ఇచ్చే వృక్ష సంపదను రక్షించండని కేశంపేట్ మండల మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆమె తన వంతుగా మొక్కలు నాటి అందరూ మొక్కలు నాటి భావితరాలకు మేలు చేయాలని కోరారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**• వ్యవసాయ పంటల సాగుపై రైతులకు అవగాహన..**





**తొలి అక్షరం/దంతాలపల్లి జూన్ 05:** దంతాలపల్లి మండల రైతు వేదిక నందు వ్యవసాయ శాస్త్రవేత్తలు డా,,రాంబాబు మరియు క్రాంతి ఆధ్వర్యంలో 'రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రైతులను ఉద్దేశించి వారు 6 అంశాల పైన ముఖ్యంగా మాట్లాడటం జరిగింది. వాటిలోతక్కువ యూరియా వాడండి సాగు ఖర్చును తగ్గించండి. అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడండి.రసీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందండి.సాగు నీటిని ఆదా చేయండి భావితరాలకు అందించండి.పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి.చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి.వ్యవసాయానికి యూరియాను అధిక మోతాదులో వాడటం వల్ల నేల యొక్క ఆమ్లత్వం పెరిగి నేలలోని సూక్ష్మ జీవులు నశించడమే కాకుండా ఇతర పోషకాలను పంట తీసు కోకుండా చేసి దిగుబడులను తగ్గిస్తాయి. కాబట్టి యూరియా సిఫారసు చేసిన మేరకు 3 నుండి 4 దఫాలుగా ఇతర పోషకాలతో కలిపి వేసుకోవాలి. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంట మార్పిడి విధానం ద్వారా నేలసారాన్ని సహజ సిద్ధంగా పెంచే పప్పు ధాన్యపు పంటలు, నూనెగింజ పంటలను మరియు నీటిని తక్కువగా వినియోగించుకునే చిరుధాన్య పంటలను వరి తర్వాత యాసంగిలో వేసుకున్నట్లయితే అధిక దిగుబడులను సాధించవచ్చు.నీటిని అదా చేసే యాజమాన్య పద్ధతులైన సూక్ష్మ బింధు సేద్యం మరియు మల్చింగ్ ద్వారా 50-60% నీటిని సంరక్షించుకోవడమే కాక అధిక దిగుబడులను సాధించుకోవచ్చు. వరి సాగుచేసే నేలల్లో నీరు ఇంకే గుణం కోల్పోయి, భూగర్భ జలాల మట్టం తగ్గిపోతుంది. ఒక ఎకరం వరి సాగు చేసే నీళ్ళతో 3 ఎకరాల జొన్న, మొక్కజొన్న మరియు వేరుశనగ పంటలను సాగు చేసుకోవచ్చని శాస్త్రవేత్తలు రైతుల కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండల వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ.. విత్తనాలు పురుగుమందులు మరియు ఎరువులు కొనేటప్పుడు రైతులు తప్పకుండా రసీదు తీసుకోవాలని, ఆ రసీదులు పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలి, మట్టి నమూనా పరీక్షలు చేపించుకోవాలి తొలకరి వర్షాలకు జీలుగ వరి నాట్లకు ముందు వేసుకొని భూమిలోనే 45 రోజుల తర్వాత కలియ దున్నడం వలస నేలలోని కర్బన పదార్థం పెరుగుతుందని వివరించారు.అదేవిధంగా శాస్త్రవేత్తలు చెప్పిన సలహాలు పాటించి అధిక దిగుబడులు అధిక ఆదాయం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆత్మ మరిపెడ డివిజన్ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయదారులకు రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం ద్వారా మంచి సాగు మెలకువలను రైతులకు తెలియజేయాలని సూచించడం జరిగింది, ఈ కార్యక్రమానికి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూగులోతు భట్టు నాయక్ కూడా హాజరు కావడం జరిగింది. అదేవిధంగా ఆత్మ డైరెక్టర్స్ బొడ్డుపల్లి వెంకన్న, ఎల్లు సంజీవరెడ్డి హాజరు కావడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొనడం జరిగింది.

# నందనం లో నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రం తక్షణమే ప్రారంభించాలి

**• కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో గురువారం రోజున కల్లు గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి జిల్లాలో కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బహిరంగ లేఖ విడుదల చేయడమైనది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేజీ కేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు,రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు మాట్లాడుతూ శుక్రవారం రోజు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి(తేదీ:06.06.2025)యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో పర్యటిస్తున్న సందర్భంగా జిల్లాలో గీత కార్మికులు ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కల్లుగీత కార్మిక సంఘం కోరుచున్నదని యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనంలో గత ప్రభుత్వం హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించడం జరిగింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ నిర్మాణం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ నేడు పడావు పడి ఉంది. దీని పనులు పూర్తి చేసి ప్రారంభించాలని అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి మొర పెట్టుకున్నప్పటికీ ఎలాంటి చలనం లేదు. తమరు వెంటనే జోక్యం చేసుకొని తగిన నిధులు కేటాయించి ఈ కేంద్రాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నాం. కల్లుగీత కార్మిక సంఘం పోరాట ఫలితంగా గతంలో నందనంలో నీరా ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇక్కడ ఐదు ఎకరాలు టాడి కార్పొరేషన్ కు భూమిని కొనుగోలు చేసింది. విస్తారంగా తాటి ఈత చెట్లు ఉన్నాయి. కానీ దీనిని పట్టించుకోకపోవడంతో పడావు పడిపోయింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం మిషనరీ ఏర్పాటు చేసింది. ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ప్రారంభమైతే జిల్లాలో మరియు రాష్ట్రములోని వివిధ ప్రాంతాల నుండి నీరా సేకరించి ఇక్కడ శుద్ధి చేయవచ్చు. బాటిలింగ్ చేసి అమ్మకాలు చేపడితే జిల్లాలోని గీత కార్మికులకు ఉపాధి అవకాశం కలుగుతుంది. హైదరాబాదు నెక్లెస్ రోడ్లోని నీరా కేఫ్ కు మరియు వివిధ ప్రాంతాలకు సమృద్ధిగా నీరాను పంపిణీ చేయవచ్చు. ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన పానీయాన్ని అందించవచ్చు. మరియు నీరాతో బెల్లము చక్కర, చాక్లెట్లు తదితర పదార్థాలు తయారు చేయవచ్చు. తాటి ఈత కమ్మల ద్వారా బుట్టలు, బ్యాగులు, దండలు తదితర ఫ్యాన్సీ వస్తువులు తయారు చేయవచ్చు. తద్వారా గీత కార్మిక కుటుంబాల మహిళలు, యువతీ యువకులకు ఉపాధి కలుగుతుంది. అందుకని ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని. పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అదేవిధంగా జిల్లాలో 298 టిసిఎస్ లో 52 టిఎఫ్టిలలో మొత్తం 350 సంఘాలలో 14262 మంది ప్రభుత్వ లెక్కల ప్రకారం గీత కార్మికులు కల్లుగీత వృత్తి చేస్తున్నారు. వారికి ఇప్పటివరకు ప్రభుత్వం గీత కార్మికులకు వృత్తి రక్షణ కోసం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు 597 మంది కార్మికుల వరకే ఇవ్వడం జరిగింది. మిగతా కార్మికులకు అందలేదు కావున జిల్లాలోని గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచలు అందించవలసిందిగా కోరుచున్నాం. జిల్లాలో ఇటీవల గీత వృత్తి చేస్తూ ప్రమాదాలకు గురై మృతి చెందిన 14 మంది శాశ్వత వికలాంగులైన 49 మంది తాత్కాలిక వికలాంగులైన 26 మంది మొత్తం 89 మంది గీత కార్మికులకు సుమారు మూడు కోట్ల రూపాయలను విడుదల చేసి బాధిత కుటుంబాలకు అందించాలని కోరుచున్నాము. అదేవిధంగా జిల్లాలో తాటి ఈత చెట్ల పెంపకానికి 50 సొసైటీలకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఐదు ఎకరాల భూమికి బోరు మోటర్ కు నిధులు కేటాయించి నీటి వసతి కల్పించాలి. గీత కార్మికులందరికీ వృద్ధాప్య పెన్షన్లు మంజూరు చేసి 4000 రూపాయల పెన్షన్లు అందించాలని పైన పేర్కొన్న సమస్యలన్నిటిని పరిష్కరించాలని జిల్లా కమిటీ తరఫున కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు భవండ్లపల్లి బాలరాజు, బత్తుల లక్ష్మయ్య, అంతటి అశోక్, మారగోని అశోక్, అబ్బగాని బిక్షం,జిల్లా నాయకులు ఎర్ర రవీందర్, కూనూరు మల్లేశం, మునుకుంట్ల లెనిన్, మచ్చ భాస్కర్, పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం దశల వారి ఉద్యమం

**జూన్ 5 నుండి 30 వరకు గ్రామాల్లో సర్వేలు**

**ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ హేచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి మండల కమిటీ సమావేశంలో రచ్చ బిక్షపతి అధ్యక్షుతన జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన 11ఏండ్ల కాలంలో వికలాంగులను అన్ని రంగాల్లో మోసం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల చట్టాల అమలు పర్యవేక్షణలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.నేషనల్ ట్రస్ట్, నేషనల్ పాలసీ, 2016 ఆర్పీడి చట్టాలను నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నలను అడ్డుకుంటామని హేచ్చరించారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు అంథోదయ రేషన్ కార్డు 35 కిలో బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం ఇవ్వాలని చెబుతుంది కానీ ఇవాళ వికలాంగులు పేదలు కారా, వికలాంగులకు సన్న బియ్యం వద్దా, అందుకోసం వికలాంగులకు 35 కిలోల బియ్యం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేసి వికలాంగుల రిజర్వేషన్స్ ఎత్తివేయాలని కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా కొనసాగించాలని జీవో విడుదల చేసిందని, దాన్ని ఎందుకు అమలు చెయడం లేదన్నారు. ప్రతి జిల్లాలో వికలాంగుల సంక్షేమ శాఖ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు స్థానిక సంస్థలు నామినేటెడ్ పోస్టులు మీరు ఆమె ఇచ్చిన మాట ఎందుకు అమలు చేస్తలేరు అదే మన పక్క రాష్ట్రంలో చెన్నైలో రాష్ట్ర మొత్తాన్ని గ్రామ పంచాయతీలో నామినేటెడ్ పోస్టు అమలు చేయడం జరిగింది. మీరు ఇచ్చిన హామీలకు ఎందుకు అమలు చేస్తలేరు వెంటనే నామిటెడ్ పోస్టులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. పెన్షన్ 6000 లకు పెంచకుండా వికలాంగులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న ప్రభుత్వం వికలాంగులకు ఎందుకు కల్పించడం లేదు. ఇప్పటికైనా వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వికలాంగుల సమాఖ్యలను పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వికలాంగుల సమస్యలపై జూన్ 5 నుండి 30 వరకు రాష్ట్ర పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా మండల గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తుమని తెలిపారు. సర్వేలో గుర్తించిన సమస్యలపై దశల వారీగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిఆర్డి మండల గౌర అధ్యక్షులు వేముల బిక్షం, మండల అధ్యక్షులు రచ్చ బిక్షపతి, ఎంపీ ఆడి,మండల ప్రధాన కార్యదర్శి సుధాగాని వెంకన్న, కోశాధికారి బుర్ర మధు, ఉపాధ్యక్షులు బద్దం హరిబాబు, సహాయ కార్యదర్శి బి రాములు, ఘనగాని చంద్రయ్య, చందు, జోగ హేమలత ,శ్రీను, మజ్జిగ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**తొలి అక్షరం/కాజిపేట్ మే 6:** కాజిపేట్ రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాజీపేట్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం రైల్వే క్వార్టర్స్ సమీపంలోని రామాలయం గుడి వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు మృతిని వయస్సు దాదాపు 45- 50 సంవత్సరాలు ఉంటాయని ఎత్తు 5.6 కోలముఖం, చామన చాయ రంగు, బార్డర్ గీతల షర్టు, నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడని మెడలో తెలుపు రంగు చైన్ ధరించి ఉన్నాడని ఎడమ చేతికి గాయమై తెలుపు పట్టి ఉందని ఆనవాళ్లు బట్టి చూస్తే అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నామని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎంజీఎం ఆస్పత్రి లో భద్రపరిచామని ఆచూకీ తెలిపిన వారు కాజిపేట్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు చెప్పారు.

## బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2025 ఎంపికకు దరఖాస్తులు చేసుకునేందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉందని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులని తెలిపారు.నూతన సృజనాత్మక ఆవిష్కరణలు, పర్యావరణం, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు తదితర వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు https:///awards.gov.in వెబ్ సైట్ నందు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు..

## పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాయికల్ శ్రీనివాస్



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 05:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూఖ్ నగర్ మండల పరిదిలోని రాయికల్ గ్రామ నివాసులు బ్యాగరి అంజయ్య మరియు యాదమ్మల ఏకైక కుమార్తే స్వాతి వివాహానికి 15000/- రూపాయల ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కుమ్మరి శ్రీనివాస్ గ్రామంలోని ప్రజలకు ఎలాంటి బాధ వచ్చిన నేనున్నానని అందరికీ భరోసా ఇచ్చాడు.మంచి మనసున్న వ్యక్తి గ్రామంలోని ప్రజలందరికీ వెన్నంటూ వుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి ,సింగిల్ విండో డైరెక్టర్ అంతయ్య, యాదగిరి, చెన్నయ్య, చిన్నయ్య, జగదీష్ పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారం

**• కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు శంతన్ రామరాజు...**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** భూభారతితో భూసమస్యలకు పరిష్కారం లభించిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు శంతన్ రామరాజు అన్నాడు. గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి శనిగపురం గ్రామంలో భూభారతి సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, రైతుల సమస్యలు విని తగు సూచనలు చేశారు. అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారం కోసం వివరాలు సేకరించారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ధరణి పేరుతో ప్రభుత్వ భూములతో పాటు నిరుపేదల భూములు సైతం అన్యాక్రాంతం అయ్యాయని వాపోయారు. ధరణి అమలులో ఎన్నో అవకతవకలు జరిగాయన్నాడు. దశాబ్దాలుగా పట్టేదారుగా ఉన్నాకూడా పట్టాపాసు పుస్తకాలు ఇవ్వకుండా గత అదికారులు ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందన్నాడు. ప్రజలంతా తమతమ గ్రామాల్లో జరిగే సదస్సుల ద్వారా తమ సమస్యలు తెలియజేసి పరిష్కారం పొందాలని పిలుపునిచ్చాడు. అనంతరం నూతనంగా భాద్యతలు చేపట్టిన తహసీల్దార్ కు రైతులంతా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిశెట్టి ఉప్పలయ్య, హరిసింగ్ నాయక్, చిట్టిమల్ల శ్రీనివాస్, బొమ్మరాజు కుమారస్వామి, ఆరే దయాకర్, కందుకూరి శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

**- లాల్ బహదూర్ రామన్నపేట ఎమ్మార్వో**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:** రామన్నపేట మండలం నిదానపల్లి గ్రామంలోనిర్వహించిన రెవెన్యూ సదస్సులో రామన్న పేట ఎమ్మార్వో లాల్ బహదూర్ మాట్లాడుతూ భూభారతి చట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని రైతుల యొక్క భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులో అప్లై చేసుకుని వారి యొక్క సమస్యను పరిష్కరించుకోగలరని తెలిపినారుఆర్ఐ శోభ సీనియర్ అసిస్టెంట్ గాలయ్య తదితరులు పాల్గొన్నారు

## కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన డిసిపి ప్రభాకర్



**తొలి అక్షరం/కాజీపేట్ మే6:** కాజీపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి రాయల ప్రభాకర్, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న, ట్రాఫిక్ ఎస్ఐలు రావెళ్ల రామారావు, కనక చంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్ నగర్ చెస్ అకాడమీ చైర్మన్ వానరాసి జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ప్రజలు,చదరంగ క్రీడాకారులు అభిమానులు**



**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 05:** మంచి మనసున్న మారాజు పిలవగానే పలికి మంచి స్వభావం గల వ్యక్తి కష్ట విలువ తెలిసిన మంచి వ్యక్తి షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్, ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి, స్వయంకృషితో ముందుకు వస్తున్న వ్యక్తి, చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న క్రీడాకారుడు పదిమందికి ఆదర్శంగా నిలుస్తూ,ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న షాద్ నగర్ నియోజకవర్గనికి చెందిన చెస్ అకాడమీ కోచ్ వానరాసి జగన్ కు హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజులు భవిష్యత్తులో మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడి యొక్క ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ మీ షాద్ నగర్ అభిమానులు, చదరంగ క్రీడాకారులు, నియోజవర్గ ప్రజలు, ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు.




# గంధమల ప్రాజెక్టును 3 టీఎంసీల సామర్థ్యం పెంచాలి

**• కల్తీ విత్తనాలు,ఎరువులు,పురుగుల మందులను అరికట్టాలని,కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా వినతి**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 05:** ఖరీఫ్ సీజన్ లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులను అరికట్టాలని, బ్యాంకు రుణాలు ఇవ్వాలని కోరుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కళ్లెపు అడవయ్య ,బేజాడి కుమార్ లు పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. రైతాంగం సాగుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన రైతాంగ సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది. వ్యవసాయ శాఖ అధికారులు ఎలాంటి వ్యవసాయ ప్రణాళిక లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి కొనసాగిస్తున్నారు. దీనితో రైతాంగం ఏ భూములలో ఏమీ పంటలు వేయాలో తెలియక గందరగోళ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మార్కెట్లో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండటంతో రైతాంగం కొనుగోలు చేసి మోసపోతుంది. సంవత్సరంలో కనీసం ఐదు నుండి ఆరు లక్షల ఎకరాల వరకు దిగుబడి తగ్గి నష్టపోతున్నాయి. రైతాంగంకు కావలసిన విత్తనాలను 20 శాతం మాత్రమే ప్రభుత్వ రంగ సంస్థల





ద్వారా అందజేస్తుంది. దీనిని ఆసరాగా చేసుకొని ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీలు విచ్చలవిడిగా నాణ్యతలేని విత్తనాలను ఉత్పత్తి చేస్తున్న వీటిపై రైతాంగం ఆధారపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలను రైతాంగానికి అందించాలని, కల్తీ విత్తనాలను అరికట్టాలని, విత్తనాలపై కార్పొరేట్, బహుళ జాతి కంపెనీల ఆధిపత్యమును అరికట్టాలని తెలియజేస్తున్నాం.2014 నుండి విచ్చలవిడిగా రాజకీయ పార్టీలు రుణమాఫీలా ప్రకటనలు చేయడంతో బ్యాంకులు రైతాంగానికి రుణాలు ఇవ్వడంలో వెనకబడుతున్నాయి.కావున బ్యాంకు రుణాలను ఇవ్వాలని ప్రభుత్వాలు మొరపెట్టుకున్న బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. చిన్నా, సన్న కారు రైతులందరితోపాటు భూములు ఉన్న రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, కౌలు రైతులతో పాటు మొత్తం రైతంగానికి ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులతో పాటు బ్యాంకు రుణాలు, వ్యవసాయ పరికరాలు ఇవ్వాలని కోరుతున్నాము. ఎస్సీ, ఎస్టీ రైతులకు ఉచితంగా ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, ఎఐకెఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య , ఉపాధ్యక్షులు చిరబోయిన రాజయ్య, మామిడాల బాల మల్లేష్, సహాయ కార్యదర్శి పిన్నపు రెడ్డి రాఘవరెడ్డి , తమ్ముడి అంజయ్య, కోశాధికారి బర్మబాబు , జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గడ్డం నాగరాజు, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఆర్ సీత, పివైఎల్ జిల్లా కోశాధికారి పగడాల శివ, డివిజన్ నాయకులు బుడిగె లక్ష్మయ్య, సమర సింహారెడ్డి, భూష శ్రీశైలం, బడికె ఉపేందర్ , ఇక్కిరిసిద్దులు, గడ్డం మంకయ్య , కుర్రి మార్కండేయ, గోరుగంటి ముత్యాలు,సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మనం మూర్ఖులమే..



**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 4:** అభిమానం ఉన్మాదమైతే నమ్ముకున్న వాళ్ళకు కన్నీళ్ళే మిగులుతయ్.. మూర్ఖత్వం శృతిమించుతే కన్నోళ్ళకు కడుపుకోతలే మిగులుతయ్.. ఆ బెంగుళూరు స్టేడియం చావులకు ఎవరు బాధ్యులు? మనం మూరు?లమే.. అది ఆట అని అది కూడా పెట్టుబడిదారుల లాభాల కోసం ఆడే ఆట అనే నిజాన్ని గుర్తించని మూర్ఖత్వం మనది.. వాళ్ళు తెచ్చిన కప్పు దేశం కోసం కాదని వందల కోట్లు పెట్టి వేల కోట్లు ఆర్జించే వ్యాపారి కోసమని ఆలోచించని అజ్ఞానం మనది.. అందుకే మనం మూర్ఖులం.. మనం మూరు?లమే.. గత సంఘటనలు పాఠాలుగా తీసుకోనీ మన అత్యుత్సాహం అందించేది ఈ విషాదాలే.. స్టేడియమైనా ఆశ్రయమైనా మసీదైనా మందిరైనా చర్చైనా గురుద్వారైనా మూర?త్వం కన్నులను కప్పేస్తే అజ్ఞానం మెదళ్ళను చుట్టేస్తే మిగిలేవి విషాదేలే.. మనం మూరు?లమే.. ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని పాలకుల అత్యుత్సాహన్ని ప్రశ్నించకుండా క్షమాపణలు ఎక్స్ గ్రేషియాలకు సంతృప్తి చెందే మన బలహీన మనస్తత్వాలను మార్చుకోనంత కాలం ఈ విషాదాలను మళ్ళీ మళ్ళీ చూడాల్సిందే.. దట్టమైన అడవుల్లో ఏం జరుగుతుందో ఏం జరగబోతుందో తెలుసుకునే మన పాలకులకు ఇవెందుకు అగుపడవో అర్థం కాని అర్థం చేసుకోలేని అమాయకత్వం మనదైనప్పుడు ఆ చావులకు బాధ్యులెవరో ఎలా అర్థమవుతుంది.. మనం మూర్ఖులమే.. దేశం కోసం పోరాడే సైనికులను చూద్దామనో ప్రజల హక్కుల కోసం పోరాడే వీరులను చూద్దామనో ఆలోచించని మనం! డబ్బుల కోసం డబ్బున్న వాళ్ళ కోసం అడే ఆటగాళ్ళ కోసం ప్రాణాలు తీసుకోవడం క్షమించరాని నేరమే..ఆ బెంగుళూరు స్టేడియం చావులకుమనమే కారణం..మన మూర్ఖత్వమే కారణం..

**- డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్**

## భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి ఆర్ఓఆర్ 2025 చట్టం: తాసిల్దార్ రమేష్ బాబు



**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 5:** నరసింహుల పేట మండలంలోని ముంగిమడుగు శివారు పకిర తండా రామన్నగూడెం ముదిరాజ బంజర గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు అనంతరం స్థానిక తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని,ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు,కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు,రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అఖిల్ రెవెన్యూ సిబ్బంది ఆశ వర్కర్లు ముత్యం. సుజాత. రసూల్ బి.తోపాటు రైతులు తోపాటు తదితరులు పాల్గొన్నారు



## బెస్టు అవైలబుల్ స్కూల్ స్కీం నందు 2025-2026 ప్రవేశాలకు ధరకాస్తుల స్వీకరణ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** మహబూబాబాద్ జిల్లాలోని గిరిజన విద్యార్థిని/విద్యార్థులకు తెలియచేయునది ఏమనగా, సంక్షేమశాఖ తెలంగాణా ప్రభుత్వం వారు 2025 – 2026 విద్యా సంవత్యరమునకు గాను “బెస్టు అవైలబుల్ స్కూల్ స్కీం” క్రింద 3వ 5వ, మరియు 8వ, తరగతి యందు ప్రవేశమునకు దరఖాస్తులు చేసుకోవాలని ఏటూరునాగారం ఐ.టి.డి.ఎ పి.ఓ. చిత్రామిశ్ర నేడు ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థి / విద్యార్థిని తల్లి తండ్రుల సంవత్సర ఆదాయం రూరల్ వారికీ రూ.1,50,000/- అర్బన్ వారికీ రూ. 2,00,000/- లోపు ఉండవలెనని విద్యార్థులకు లాటరి పద్ధతిన డ్రా తీయబడునని. ఇట్టి దరకాస్తు ఫారములు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము మహబూబాబాద్ లో తేది: 09-06-2025 నుండి చివరి తేది: 13-06-2025 సాయత్రం 5.00 లోపు దరఖాస్తు చేసుకోగలరన్నారు. ఇట్టి ధరకాస్తులను పరిశీలించి డ్రా తీయబడునన్నారు.మొత్తం (73) సీట్లలో 3వ, తరగతికి 50%, 5వ, తరగతికి 25%, 8వ తరగతికి 25% చొప్పున కేటాయించబడునని మొత్తం సీట్లలో 33% బాలికలకు కేటాయించబడునని, ఒక కుటుంబంనుండి ఒక్కరు మాత్రమే ఈ స్కీం క్రింద అర్హులని, బాలికలకు ఈ నిభందన వర్తించదన్నారు.దరఖాస్తు ఫారములు ఉపసంచాలకులు జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము, ఐ డి ఓ సి మహబూబాబాద్, మరియు సహాయ గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయము, కొత్తగూడ మరియు మహబూబాబాద్ నందు 09-06-2025 నుండి తీసుకొని పూర్తి చేసిన అప్లికేషనులు అదే ఆఫీస్ ల నందు 13-06-2025 సాయంత్రం 5.00 లోపు సమర్పించవలెనన్నారు.తప్పనిసరిగా జతచేయవలసిన ధ్రువపత్రములు1. కులము ధ్రువికరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే మీ సేవ ద్వారా తీసుకున్నది.2. ఆదాయం ధ్రువికరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే 01-04-2025 తరువాత మీ సేవ ద్వారా తీసుకున్నది.3. నివాస ధ్రువీకరణ పత్రము సంబందిత తాసిల్దారుగారిచే మీ సేవ ద్వారా తీసుకున్నది.4. బొనఫైడ్ సర్టిఫికేట్ ప్రస్తుతము చదువుతున్న పాఠశాల నుండి. 5.ఆదార్ కార్డు.6. విద్యార్థుల పాస్ ఫోటోలు (04)

## రామన్నపేట సిపిఐ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ రచ్చయాదగిరి

**• సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ ఏనుతల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడినది**



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 5:**రామన్నపేట సిపిఐ పట్టణ 18వ మహాసభ రామన్నపేట సిపిఐ పార్టీ పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శిగా నచ్చే యాదగిరి సహాయ కార్యదర్శిగా ఎన్నికల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మండల కార్యదర్శి ముత్తుకూరు నరసింహ తెలిపారు సిపిఐ పార్టీ రామన్నపేట పార్టీ కార్యాలయంలో 18వ మహాసభ ఊటుకూరు భగవంతు అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సీపీఐ పార్టీ నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ కార్మిక కర్షక అండగా పేదలకు అండగా ఉంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేస్తూ ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అందుకే గ్రామ గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తాను కోరాడు ఈ కార్యక్రమంలో శివరాత్రి సమయం సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య వీరమల్ల ముత్తయ్య గంగాపురం వెంకటయ్య పల్లె మల్లేశం గంగాపురం మల్లమ్మ ఊటుకూరు కృష్ణ సిహెచ్ మల్లేశం కళ్యాణ్ యాదగిరి పర్స సుదర్శన్ పట్ల నర్సింలు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సును సందర్శించిన అదనపు కలెక్టర్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కే. వీరబ్రహ్మాచారి, మహబూబాబాద్ మండలం,శనిగాపురం రెవెన్యూ గ్రామంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సదస్సుకు హాజరైన రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి ఈ చట్టం ప్రవేశపెట్టిందని దీనిని అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ చంద్ర రాజేశ్వరరావు,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో వైద్య ఆరోగ్య శాఖ సేవలపై సమీక్ష సమావేశం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** గురువారం గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీనివాస్ రావు అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో జిల్లా వైద్యారోగ్య శాఖ తరపున అందుతున్న సేవల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, "నవజాత శిశువుల సంరక్షణ "( ఎస్ ఎన్ సి యు), డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ ( డి ఈ ఐ సి), అసంక్రమిత వ్యాధులు, బిపి,షుగర్,,, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, టీ. హబ్ డయాగ్నస్టిక్స్ సెంటర్, తీవ్రమైన అనారోగ్యముతో బాధపడుతున్న వ్యక్తులకు "పల్లటివ్ కేర్" అనేది "ప్రత్యేకమైన వైద్య సంరక్షణ" సేవలు జిల్లాలో ప్రజలకు అందేలాగా, డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సేవలల్లో, మానసికంగా బాధపడుతున్న వారికి, చెవులు సరిగా వినబడని వారికి, ఫిజియోథెరపీ, ఈ సేవలన్నీ జిజిహెచ్ లో రిఫర్ అయిన కేసులు అన్నింటిని కూడా సేవలు అందించే లాగా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా టీ హబ్ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చిన శాంపుల్స్ రిజల్ట్స్



ని త్వరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపించాలని, నవజాత శిశువులకు సంరక్షణ చర్యలు చేపట్టాలని,తీవ్రమైన అనారోగ్యంతో వచ్చిన పుట్టిన దగ్గరి నుంచి 28 రోజుల పిల్లలందరికీ ఆరోగ్య సేవలు అందించాలని, రాష్ట్రీయ బాల స్వస్త్ (ఆర్ బి ఎస్ కే) కార్యక్రమంలో, అంగన్వాడి స్కూల్ పిల్లలకు, ప్రైమరీ స్కూల్ హై స్కూల్ లో ఉన్న పిల్లలకు,కంటికి సంబంధించిన వ్యాధులైన, వినికిడి లోపం ఉన్న, మానసికంగా బాధపడుతున్న వారికి, డైక్ సెంటర్ ద్వారా సేవలందించబడునని ప్రజలకు,ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా పాలియేటివ్ కేర్ లో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న పేషెంట్స్ కి, ఇంటి దగ్గరికి వాహనం ద్వారా వచ్చి డాక్టర్లతో పరీక్షలు చేసి ఉచిత చికిత్స అందించబడునని పేర్కొనడం జరిగింది.రానున్న వర్షాకాలంలో కీటక జనీత వ్యాధులైన చికెన్ గునియా, మలేరియా, డెంగు వ్యాధులు సంభవించకుండా డ్రై డే ఫ్రైడే విధానాన్ని ప్రజలు అలవర్చుకునేలా క్షేత్ర స్థాయి సిబ్బంది అవగాహన కల్పించాలని,జనరల్ హాస్పిటల్లో ఉన్న కౌన్సిలర్స్ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్స్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు,ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ ఆయుష బేగం, పిరియాటిక్స్ హెచ్ ఓ డి,ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ సారంగం,డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ నాగేశ్వరరావు, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సిసి అనిల్, డిఈ ఐ మేనేజర్ విగ్నేష్, టి. హబ్ మేనేజర్ అనురాధ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం

- **బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో....**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో,ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించు



కోవాలి కానీ వివాదాలకు చోటియ్యరాదన్నారు.పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి



ఒక్కరి సహకారం ఉండాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్టీవో సాయి చరణ్,మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మరిపేడ పి శాంత కుమార్,నరేష్ రెడ్డి, ఉదయ్,సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం

- **ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలకు యోగాభ్యాసం**
- **తొర్రూర్ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో శిక్షణ**
- **డా.కిరణ్ కుమార్ పర్యవేక్షణలో అంగన్‌వాడీలకు యోగాసనాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు)జూన్5:** ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి,ఆందోళనలు అధిగమించడానికి యోగాతో ఆరోగ్యం సాధ్యమని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల,తొర్రూర్ సీనియర్ వైద్యాధికారి జిల్లా ఆయుష్ ఇన్‌చార్జ్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ అన్నారు.11వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల ప్రణాళికలో భాగంగా గురువారం బీరప్ప నగర్‌లోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తొర్రూర్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల సీనియర్ వైద్యాధికారి డాక్టర్ పి. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.యోగా శిక్షకులు డాక్టర్ పి. కిరణ్ కుమార్, మురళీకృష్ణలు ప్రతిరోజూ చేయవలసిన కనీస యోగాసనాల అభ్యాస ప్రణాళికను వారికి తెలియ జేసి, ఆసనాలను అభ్యాసం చేయించారు.అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని, ప్రజలందరికీ యోగా ప్రాముఖ్యతను తెలియజేయాలనే లక్ష్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ....యోగాభ్యాసం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.దీనిని దైనందిన జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని డాక్టర్ పి. కిరణ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆశా,అంగన్‌వాడీ కార్యకర్తలు తమ గ్రామాల్లోని ప్రజలకు యోగా ప్రాముఖ్యతను వివరించాలని, వారిలో యోగా పట్ల ఆసక్తిని పెంపొందించాలని ఆయన కోరారు.




# రోడ్డంతా కంకర పోసి వదిలేశారు

- **జల్లి లింగగిరి ఆర్ఎంబి రోడ్డు అద్వాన పరిస్థితి**
- **వాహనాల టైర్లు పగిలి ప్రమాదాలకు గురవుతున్న పట్టించుకోని వైనం**
- **బి.ఆర్.ఎస్ మండల నాయకులు మేడమ్ కుమార్**



**తొలిఅక్షరం/చెన్నారావుపేట జూన్ 5:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని జల్లి నుండి లింగగిరి క్రాస్ రోడ్డు వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులను గత 15 నెలల క్రితం ప్రారంభించి కంకర పరిచి వదిలేశారు ఇప్పటివరకు తారు వేయకపోవడంతో నిత్యం నర్సంపేట నుండి సూరిపల్లి వైపువెళ్లే వాహనదారులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులూ ఎదుర్కొంటున్నారు. కంకర తేలి ఉన్నందున వాహనాలు పలుమార్లు జారడం చిన్న చిన్న ప్రమాదాలు జరగడం. వాహనాల టైర్లు పలుమార్లు పగిలి ఆర్థికంగా నష్టపోతున్నారు అని తెలియజేశారు. అంతేకాకుండా రానున్న వర్షాకాలంలో మరింత ప్రమాదాలకు గురి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని. ఆవేదనను వ్యక్తం చేశారు అంతే కాకుండా వెంటనే సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, వర్షాకాలానికి ముందే పూర్తి చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా లింగగిరి,సురుపల్లి, శంకరం తండా,చుట్టుపక్క గ్రామ ప్రజలు సంబంధిత అధికారులను వేడుకుంటున్నారని తెలియజేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**తొలి అక్షరం/నర్సంపేట జూన్ 5:** వరంగల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట (అటానమస్)లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రసాయన శాస్త్రం విభాగము ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షత వహించగా డాక్టర్ కందాల సత్యనారాయణ డాక్టర్ భద్రు భుక్య సమన్వయకర్తలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుని యొక్క బాధ్యత అని, పర్యావరణ రక్షణ ప్రతి ఒక్క పౌరుడు ప్రాథమిక విధిగా భావించి పర్యావరణ రక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ కందాల సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడు పర్యావరణ రక్షణ కోసం తన వంతుగా చెట్లను పెంచాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అధ్యాపకులకు రసాయన శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ మల్లం నవీన్ గారి చేతుల మీదుగా పర్యావరణహితమైన జూట్ బ్యాగులను పంపిణీ చేయడం, మొక్కలను నాటడం లాంటి కార్యక్రమం నిర్వహించి ఇకముందు కూడా కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసారు.కార్యక్రమంలో రసాయన శాస్త్రం అధ్యాపకులు డా.భద్రు భూక్యా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ స్టాఫ్ సెక్రెటరీ డాక్టర్ సోమయ్య, కంట్రోలర్అఫ్ఎగ్జామ్స్ ఎస్.కమలాకర్, రహీముద్దీన్ ,డా.బి.గాయత్రి, డా.రాంబాబు,డా.రాజీరు,డా. సంధ్య,ఆర్.రుద్రాణి, రజిత, డా.పూర్ణచందర్, వీరన్న, రమేష్, గ్లోరీ,మాధవి,లక్ష్మి, ,దివ్య,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు






# ప్రతి గ్రామంలోని మాదిగ వాడలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలి

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక మంద కోమరమ్మ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా కమిటీ సమావేశం పోలేపాక ప్రవీణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుగ్గిల పీరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జాతీయ నాయకులు పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ మరియు మాదిగ ఉపకులాల ఆత్మగౌరవం హక్కుల పోరాటం 30 సంవత్సరాలు పోరాడి అంతిమంగా ఎస్సీలకు వర్గీకరణ సాధించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన అమరుల త్యాగాలను గుర్తిస్తూనే ఈ సమాజంలో దండోరా ఉద్యమానికి సహాయ సహకారాన్ని అందించిన అన్ని వర్గాల సమాజానికి యావత్తు మాదిగ జాతి రుణపడి ఉంటుందని భవిష్యత్తులో సమాజ రుణం తీసుకోవడం కోసం ఎంఆర్పిఎస్ ముందు ఉండి పోరాడుతుందని అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఏర్పడి జూలై 07 నాటికి 31 సంవత్సరాలు కాబోతున్న సందర్భంగా ప్రతి గ్రామంలో మాదిగ పల్లెలో జెండాలు ఎగురవేస్తూఎమ్మార్పీఎస్ పోరాటాన్ని తెలియజేస్తూ సమావేశాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగింది .అలాగే జిల్లాలోని నూతన కమిటీలు, ఎమ్మార్పీఎస్ గద్దెలు లేని గ్రామాల్లో నూతన నిర్మాణం చేపట్టాలని తెలియజేశారు. మండలాలకు నూతన ఇన్చార్జిలో నియమించడం జరిగింది.**జిల్లాలోని మండలాల ఇన్చార్జులు** 1. పెద్ద వంగర అశోక్ మాదిగ. 2. తొర్రూరు మండలం సురుగు ఐలయ్య మాదిగ.3. దంతాలపల్లి మండలం ఇమ్మడి వెంకటేశ్వర్లు మాదిగ.4. నర్సింహుల పేట మండలం పోలెపాక ఎల్లయ్య మాదిగ.5. నెల్లికుదురు మండలం కొమ్ము రవీందర్ మాదిగ.6. చిన్నగూడూరు మండలం మరిపెడ మండలం చాగంటి రమేష్ మాదిగ.7. చీరోకు మండలం కందిపాటి బిక్షపతి మాదిగ.8. కురవి మండలం కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ.9. డోర్నకల్ మండలం ఇరుగు రవి మాదిగ.10. గార్ల మండలం పోలేపాక ప్రవీణ్ మాదిగ, పల్లెపంగు నాగరాజు.11. బయ్యారం మండలం తీగల ప్రేమ్ సాగర్ మాదిగ.12. మహబూబాబాద్ మండలం కత్తుల రేణుక మాదిగ, ఎండి రజియ మాదిగ,13. ఇనుగుర్తి మండలం పాశం సాంబయ్య మాదిగ మాదిగ.14. కేసముద్రం మండలం కోల శివ మాదిగ.15. గూడూరు మండలం మిడతపల్లి యాకయ్య మాదిగ.16. కొత్తగూడ మండలం చింత అనిల్ మాదిగ.17. గంగారం మండలం సురేష్ మాదిగ.ఎమ్మార్పీఎస్ నాయకులు విహెచ్ఎస్ నాయకులు పోలేపాక శంకర్ మాదిగ,ఎండీ యాకూబ్ పాష, నాగరాజు మాదిగ, వెంకటేశ్వర్లు మాదిగ,రవీందర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగలు పాల్గొన్నారు.

# దశాబ్దాల పోరాటాల ఫలితమే జీవో 89

- **మరిన్ని న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చాలి**
- **ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న భుజంగారెడ్డి**




**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 05:** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డి) దశాబ్దకాలంగా సాగించిన నిరంతర ఉద్యమాల ఫలితంగా తాజాగా ప్రభుత్వం జీవో 89ను విడుదల చేయడం హర్షనీయమని ఎన్పీఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 40 శాతం వైకల్యం కలిగినవారికి చదువుతో సంబంధం లేకుండా సహాయ పరికరాలు అందించాలని కేంద్ర ఆర్ పిడబ్లుడి చట్టం 2016లోనే పేర్కొనినప్పటికీ, గత ప్రభుత్వ హయాంలో అమలు కాకపోవడంతో లక్షలాది మంది వికలాంగులు తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు.ఎన్పీఆర్డి 2014 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగించిందని, ముఖ్యంగా 2024 డిసెంబర్ 9న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా, మే 13న వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించాయని తెలిపారు.జీవో 89తో తొమ్మిది రకాల సహాయ పరికరాలను 40 శాతం వైకల్యం ఉన్న వారికి అందించనుండటం శుభపరిణామమని చెప్పారు. అయితే ఆదాయ పరిమితి అడ్డంకిగా లేకుండా ప్రతి అర్హుడికీ పరికరాలు అందేలా జీవోలో మార్పులు చేయాలని కోరారు.అలాగే వికలాంగుల పింఛన్‌ను రూ.6,000కి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి డి.సీతక్కకు, జీవో సాధనలో ప్రధాన పాత్ర పోషించిన టీపీసీసీ చైర్మన్ ముత్తినేని వీరయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.





## నిధులు లేవని పిల్లల పార్కు అభివృద్ధిలో మున్సిపాలిటీ నిర్లక్ష్యం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** మైస శ్రీనివాస్ మాట్లాడుతూ మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని ఈదుల పూస పల్లి రోడ్డు మహర్షి స్కూల్ పక్కన ఉన్న మున్సిపల్ పిల్లల పార్క్ లో సౌకర్యాలు కల్పించాలి.మెయిన్ రోడ్డు నుండి పార్క్ వరకు ఉన్న 200 మీటర్లు ఉన్న దూరం మొత్తం కంకర రాళ్లతో ఉండడం వలన పిల్లలతో బైక్ పై వెళ్లేవారు తరచుగా జారీ పడుతున్నందున.పార్క్ వరకు పక్కా రోడ్డు నిర్మించాలి.పార్క్ లో వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలి.తాగునీటి సౌకర్యం కల్పించాలి.సెలవు రోజుల్లో ప్రతి రోజు 100-200 మంది సందర్శకులు వచ్చే పార్కు లో కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత స్థానిక మున్సిపాలిటీ దే.పిల్లలపట్ల అందరూ బాధ్యత గా వ్యవహారించాలి.నిధులు లేవని పార్క్ అభివృద్ధిలో మున్సిపాలిటీ నిర్లక్ష్యం తగదు.మున్సిపాలిటీ ప్రవేశ రుసుము గా రు.5/.వసూలు చేస్తున్నను,సౌకర్యాల కల్పనకు నిధుల కొరత అంటున్నారు.ప్రస్తుతం మహబూబాబాద్ లోని పలు కూడళ్ళలో ఉన్న ఫౌంటైన్స్ ను కూల్చువేసి కొత్తగా కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేపడుతున్న మున్సిపాలిటీ కి పిల్లల పార్క్ అబ్బువృద్ధికి నిధులు లేవని అంటున్నారు. పార్క్ అభి వృద్ధికి మహబూబాబాద్ కు సంబందించిన ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి పిల్లల పార్క్ ను అభివృద్ధి చేయాలి.

## సంస్థాగత నిర్మాణాలను బలపరుచుదం



**తొలి అక్షరం/కామారెడ్డి, జూన్ 5:** సంస్థాగత నిర్మాణాలను మరింత బలోపేతం చేద్దాం, ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 ను గ్రామాలు, మండలాలలో ఘనంగా జరుపుదాం. కామారెడ్డి జిల్లా సమావేశంలో జిల్లా పర్యవేక్షకులు,మంథని సామ్యెల్ మాదిగ అన్నారు.

# మూసివేసిన బడులను బడి బాటలో తెరిపించాలి

**• తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** మహబూబాబాద్ జిల్లాలో 2024 -25 విద్యా సం.లో విద్యార్థులు నమోదు కాలేదని కారణంగా 167 పాఠశాలను మూసివేశారు. ఇందులోగిరిజన తండాలు, కోయగుంపు లలోనే 140 పాఠశాలలు ఉన్నాయి.మహబూబాబాద్ జిల్లా పూర్తిగా గిరిజన జనాభా అధికంగా గల జిల్లా.ఈ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో నలుగురు గిరిజన శాసనసభ సభ్యులు ఉన్నారు.అయినను గిరిజన తండాలు, కోయగుంపులలోని పాఠశాలలే మూతపడటం శోచనీయం.ఐదు నియోజకవర్గాల శాసనసభ సభ్యులు తమ నియోజకవర్గంలోని ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత విద్యాసంస్థల వరకు విద్యాస్థితి గతులను సమీక్ష చేయకపోవడం వల్లనే బడులు మూత పడినవి.మహబూబాబాద్ జిల్లాలోమూతపడిన 167 పాఠశాలలో.నియోజక వర్గాలవారీగా. మహబూబాబాద్ నియోజకవర్గం లోని ఐదు మండలాలలో 350 పాఠశాలలు ఉండగా 50 పాఠశాలలు మూసివేసినారు. డోర్నకల్ నియోజకవర్గంలో ఏడు మండలాల్లో 329 పాఠశాలలు ఉండగా.78 పాఠశాలలను మూసేశారు. పాలకుర్తి నియోజకవర్గం లోని (తొర్రూరు,పెద్దవంగర) లో 82 పాఠశాలలు ఉండగా 12 మూసివేశారు.ఇల్లెందు నియోజకవర్గంలో (గార్ల



బయ్యారం )లో 136 పాఠశాలలు ఉంటే 12 పాఠశాలలు మూత గురైనవి. ములుగు నియోజకవర్గం (గంగారం,కొత్తగూడ )లో 98 పాఠశాల ఉంటే 15 పాఠశాలలు మూతబడినవి. **మండలవారీగా పాఠశాలల సంఖ్య, మూతబడిన బడుల సంఖ్య వివరాలు.** మహబూబాబాద్- (119),19.కేసముద్రం (65),8.గూడూరు (93),11.ఇనుగుర్తి (28),8. నెల్లికుదురు (55),4.డోర్నకల్ (50),12.కురవి (57),6.మరిపెడ (100),36.సీరోల్ (27),3.నర్సింహులపేట (46),6.దంతాలపల్లి (29),6.చిన్న గూడూరు (20),9.తొర్రూర్ (54),8.పెద్దవంగర (32),4.గార్ల (59),9. బయ్యారం (77),3.కొత్తగూడ (62),8.గంగారాం (36),7.ఉన్నవి.ఈసారి బడి బాటలో మూసివేయబడిన 167 పాఠశాలల హాబిటేషన్స్ కు ఉపాధ్యాయులను బడి బాట కోసం డిప్యూటేషన్ చేస్తూ ఆయా పాఠశాలలో బడి ఈడు పిల్లలు ఉంటే తల్లిదండ్రులను ఒప్పించి వారి కోరిక మేరకు సౌకర్యాలు కల్పించి




ఆ పాఠశాలలను తెరిపించాలని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ మహబూబాబాద్ జిల్లా తరఫున జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ,శాసనసభ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాం.ఈసారి బడి బాటలో మూసేసిన బడులు తెరిపించే ప్రణాళిక చేయకపోతే భవిష్యత్తులో మరొక 300పైగా పాఠశాలలను మూసివేసే ప్రమాదం ఏర్పడుతుంది.కావున జిల్లా విద్యలో అభివృద్ధి కావాలంటే గిరిజనులలో ముఖ్యంగా ఇప్పటికే మహిళల అక్షరాస్యత తక్కువగా ఉందనే విషయం అందరికీ తెలుసు కాబట్టి గిరిజన ప్రాంతాలలో మూసివేసిన బడులను జరిపించుటకు కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేసి అమలుపరచాలని విజ్ఞప్తి చేస్తున్నాం.మామిడాడల సత్యనారాయణ జిల్లా కన్వీనర్.మైస శ్రీనివాసులు. స్టేట్ కో కన్వీనర్. ఎస్.కె జానీ, ఎస్ విష్ణువర్ధన్,హెచ్ లింగ్య,పి లక్ష్మయ్య, బి చైతన్య,జిల్లా కో కన్వీనర్స్..

# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**• ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులుజడ సత్యనారాయణ**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 5:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు అఖిలభారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ధర్నా నిర్వహించడం జరిగినది. ఈ ధర్నాకు అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గుజ్జు దేవేందర్ అధ్యక్షత వహించగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాకాలం రుతుపవనాలు 10 రోజులు ముందుగానే మన రాష్ట్రంలోకి వచ్చాయి. కానీ ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు సాగు ప్రణాళికని తగవిదంగా రూపొందించలేదని నాణ్యమైన విత్తనాల కంటే ముందే నకిలీ విత్తనాలు రైతులకు ప్రైవేటు వ్యాపారులు అంటగడుతున్నారని దీనిని వ్యవసాయ అధికారులు అరికట్టడంలో ప్రతి సంవత్సరం విఫలమవుతున్నారని రైతు సంఘాలు ప్రతి సంవత్సరం ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు మేలుకొలుపుతున్నప్పటికీ కూడా యంత్రాంగం మొద్దు నిద్రపోతున్నదని ఇప్పటికైనా యంత్రాంగం మేలుకొని నక్కిలే విత్తనాలు, ఎరువులు, క్రిమి సహకార మందులు అమ్మే వ్యాపారులపై దాడులు నిర్వహించి దొరికిన వారిపై పీడియా చట్టం పెట్టి వారి వ్యాపార లైసెన్సు రద్దు చేయాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు క్రిమిశాకారమందులు ప్రభుత్వమే ఎస్సీ,ఎస్టీ రైతులకు




ఉచితంగా ఇవ్వాలని మిగతా ఇతర రైతులకు 75% సబ్సిడీ ద్వారా ప్రభుత్వమే నేరుగా విత్తనాలను అందజేయాలని రైతులకు ఉండబడిన పాత అప్పులన్నింటిని బ్యాంకులలో ఒకే దపాలు రుణమాఫీ అయ్యేవిధంగా ప్రభుత్వం జోక్యం చేసుకొని వాటిని రద్దు చేయాలని కొత్త రుణాలని సకాలంలో బ్యాంకుల వారు ఎలాంటి కొర్రీలు పెట్టకుండా రుణాలు అందజేయాలని వ్యవసాయానికి సాగనీరు అందించడానికి మధ్యతరహా, చిన్న తరహా ప్రాజెక్టుల్ని నిర్మించాలని కాలువల, ద్వారా చెరువులు కుంటలని నింపాలని రెండో పంటకు కూడా నీరందించాలని ఏజెన్సీ మండలాలైన బయ్యారం, గార్ల మండలాలలో గోదావరి నది ద్వారా సీతారామ ప్రాజెక్టు నుండి నీటిని అందించాలని గ్రామాలలో ఐకెపి సింగల్ విండో గిరిజన కార్పొరేషన్ సహకార సంఘాల ద్వారా నడుపుతున్న కొనుగోలు కేంద్రాలకు బడ్జెట్ కేటాయించి అన్ని పంటలు గ్రామాలలోనే అమ్ముకునేందుకు గోడౌన్లు ప్రభుత్వమే స్థలాలను కేటాయిస్తూ నిర్మాణాలు చేపట్టాలి అదేవిధంగా రైతుబంధు, రైతు బీమా ప్రధానమంత్రి ఫసల్ బీమా ను రెండు లక్షల రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని పోడు భూములకు భూభారతిలోనే పట్టాలు అందజేయాలని పోడు రైతులందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కౌలుదారి రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని 60 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు 2500 రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వాలని వరికి ఇస్తానన్న బోనస్ డబ్బులు కొందరికి అందాయని మిగతా రైతులకు ఇవ్వలేదని ఇప్పటికైనా అందరికీ బోనసులు చెల్లించాలని వరి పంటకు కేవలం 69 రూపాయలు మాత్రమే పెంచారని పెట్టుబడికి అయ్యే ఖర్చులతో పోల్చుకుంటే ఇది ఏమాత్రం సరిపోదని స్వామినాథన్ సిఫారసుల మేరకు సీటు ప్లస్ 50% ధరల మేరకు అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు అందజేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ధర్నా అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెంట్ డి మాల్యా కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ, ఎస్ కే బాబన్న, బట్టు నాగేశ్వరరావు, గుగులోతు సక్రు, మైనం యాకన్న, కొమురెల్లి సోమిరెడ్డి, చింతా వెంకన్న, గూడూరు లక్ష్మయ్య, జుజ్జూరి వెంకటనారాయణ, మింగు భగవాన్, కుషిని బాబురావు, గౌరీ భద్రయ్య, చారి, హరీష్, భువనగిరి మధు, మాదారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సెలబ్రేషన్ల పేరుతో ప్రాణాల నష్టం

**• క్రీడా వేడుకల్లో విషాదం • క్రీడలు కేవలం వ్యాపారమా? నైతిక విలువల సంగ్రామమా? • ఎల్పీజీ జాతీయ అధ్యక్షులు పింగళి వేంకటేశ్వర రావు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్5:** విలువలు, బాధ్యతలు,ప్రాణాల ప్రాముఖ్యత క్రీడలు ఉత్సాహాన్ని,ఉద్వేగాన్ని నింపేవి.విజయాలు ఆనందాన్ని పంచుతాయి.అయితే ఇటీవల కాలంలో ఈ సెలబ్రేషన్ల పేరుతో చోటు చేసుకుంటున్న దురదృష్టకర సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా బెంగళూరులో జరిగిన ఐపీఎల్ విజయ సంబరాల సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటలో అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం, క్రీడల వ్యాపార స్వరూపం,వాటి నిర్వహణలో లోపాలను స్పష్టం చేస్తోంది.

### సెలబ్రేషన్ల పేరుతో ప్రాణాల నష్టం:

తట్టుకోలేని విషాదం ఒక జట్టు విజయం సాధించినప్పుడు కలిగే సంతోషం అనిర్వచనీయం. కానీ ఆ సంతోషం అదుపుతప్పి, ప్రాణాలను బలిగొనడం అత్యంత విచారకరం.ఇది ఏ స్థాయి టోర్నమెంట్ అయినా సరే,ఆట కోసం ప్రాణాలు పోవడం ఎంతవరకు సమంజసం అనేది ప్రధాన ప్రశ్న. ప్రపంచకప్ వంటి పెద్ద ఈవెంట్లలో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటే, సమాజం ఎటు పోతోందో ఆలోచించుకోవాలి.సరైన ప్రణాళిక లేకుండా, కట్టుదిట్టమైన నియంత్రణ లేకుండా జరిగే ఈ సంబరాలు విషాదకర పరిణామాలకు దారితీస్తున్నాయి.ప్రాణాలు కోల్పోయిన తర్వాత కూడా సంబరాలు కొనసాగడం మానవత్వాన్ని ప్రశ్నిస్తోంది.రాజకీయాల మాయాజాలం, మానవతా ధర్మాన్ని దిగజార్చే చర్యలు ఇలాంటి దుర్ఘటనలు జరిగినప్పుడు “దురదృష్టం” అని, “పరిహారం”, “ఉచిత చికిత్స” వంటి ప్రకటనలు చేయడం నాయకులకు అలవాటుగా మారింది.కానీ ఇది కేవలం దురదృష్టవశాత్తు జరిగిన సంఘటనను రాజకీయంగా వాడుకునే ప్రయత్నమే తప్ప, బాధ్యతను స్వీకరించడం కాదు.వారు జాగ్రత్తగా ఉండాల్సింది అని బాధితులపై తప్పు నెట్టడం మానవతా ధర్మాన్ని దిగజార్చే చర్య.పుల్వామా ఘటనతో కలిచిపోయిన మనం, బెంగళూరు సంఘటనను మరో హెచ్చరికగా భావించాలి. బాధితులు సాధారణ ప్రజలే కాగా బాధ్యత తీసుకోవాల్సిన వారు మాత్రం తప్పించుకుంటుండటం బాధాకరం.

### క్రీడలు కేవలం వ్యాపారమా?

### నైతిక విలువల సంగ్రామమా?

నేటి క్రీడలు గెలుపు, కృషి, నైపుణ్యం కంటే ఎక్కువగా డబ్బు, బ్రాండ్‌లు, కమర్షియల్ డీల్‌ల చుట్టూ తిరుగుతున్నాయి.ఐపీఎల్ వంటి లీగ్‌లు యువతకు వేదికలు ఇస్తున్నా అదే సమయంలో వాస్తవ ప్రతిభను కబళించే చీకటి వ్యవస్థలు పెరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే సాధారణ ఆటగాడికి కేవలం టాలెంట్ ఉంటే సరిపోవడం లేదు ఫాలోయింగ్, ఏజెంట్లు, మార్కెటింగ్ మాయాజాలం కూడా అవసరం అవుతున్నాయి. 1975లో భారతదేశం హాకీ ప్రపంచ కప్ గెలిచినప్పుడు టీవీలు, స్పాన్సర్లు లేరు. ఆటగాళ్ల కృషిని దేశం గర్వంగా చూసింది.కానీ ఇప్పుడు, “బ్రాండబుల్” కానందున హాకీ క్రీడాకారులకు సరైన గుర్తింపు, గౌరవం లభించడం లేదు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సిఏ) వంటి సంస్థల్లో సెలెక్షన్లు డబ్బు,సిఫార్సుల ఆధారంగా జరుగుతున్నాయన్న ఆరోపణలు యువ క్రీడాకారుల నమ్మకాన్ని నాశనం చేస్తున్నాయి.ఇది క్రీడా వ్యవస్థపై కలుషితమైన మచ్చగా మిగిలిపోతోంది.

### మార్పు కోసం ఒక విజ్ఞప్తి:

నాయకులు, నిర్వాహకులు, ప్రభుత్వ ప్రతినిధులు దయచేసి మానవత్వంతో ప్రవర్తించాలి.నియమాలను పాటించి, విలువలను పెంపొందించాలి.డబ్బుతో మానవ స్వభావాన్ని కొలవలేం. క్రీడలను మళ్లీ నిజమైన విలువల వైపు తీసుకెళ్లాలి.ప్రతి యువ క్రీడాకారుడికి సమాన అవకాశాలు ఇవ్వాలి వారి నేపథ్యం చూసి కాదు వారి ప్రదర్శనను బట్టి నిర్వాహకులు తాము చేసే పనికి బాధ్యత వహించాలి,డబ్బు కంటే నైతికతను ప్రామాణికంగా తీసుకోవాలి. అభిమానులు ఆటగాళ్లను వారి ఆటకై, వ్యక్తిత్వంకై గౌరవించాలి, వారి బ్రాండ్ వాల్యూ కోసం కాదు.మనం క్రీడలను కేవలం వ్యాపారంగా కాకుండా, జాతీయ గౌరవంగా, యువత భవిష్యత్తుగా, నైతిక విలువల పోరాటంగా చూడాలి. అప్పుడే మన దేశంలో సత్యమైన క్రీడాస్ఫూర్తి తిరిగి వెలుగులోకి వస్తుంది.అంత పెద్ద కార్యక్రమానికి అనుమతి ఇచ్చేటప్పుడు, ప్రజల భద్రతను ప్రమోషన్లు, సెలబ్రేషన్స్ కంటే తక్కువగా చూడకూడదు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు నా హృదయపూర్వక సానుభూతి.ఈ సంఘటన కేవలం ఒక వార్తగా మిగిలిపోకుండా మార్పు కోసం నిలబడాలి.

